వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 177
పేజీలు : 08 | వెల: రూ.5/-

శుక్రవారం
ఏప్రిల్ 11, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## బీఆర్ఎస్ రజితోత్సవ సభతో సత్తా చాటుదాం




- 27న సభ చూసి సీఎం రేవంత్ దిమ్మతిరగాలి
- సిరికొండ మధుసూదనాచారి

8లో..

# పాత్రికేయులకు పంగనామాలు..








### అమలుకు నోచని ఇళ్ల స్థలాల కేటాయింపు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్ 11 :** ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న పాత్రికేయుల చిరకాల వాంఛ ఎండమావులను తలపిస్తోంది. ఇళ్ల స్థలాల కేటాయింపు ఎక్కడ వేసిన గొంగళి అక్కడిలాగే ఉంది. దశాబ్దాలుగా పాలకులు ఇస్తున్న హామీలు నీటిమూటలుగానే మిగిలాయి. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండవర్గాలు ఉద్యమించాయి. ఎందరో ఆత్మబలిదానాలు చేసుకున్నారు. వీరిలో పాత్రికేయులు సైతం ఉన్నారు. వీటన్నింటినీ బాహ్య ప్రపంచానికి చూపడంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు తమవంతు పాత్ర పోషించారు. స్వరాష్ట్రం సాకారమై పదకొండు సంవత్సరాలైనా అక్షరాలనే నమ్ముకున్న కలం కార్మికుల కల మాత్రం నెరవేర లేదు. సమాజంలో కొన్నివర్గాలకైనా ఎంతోకొంత సంక్షేమ పథకాలు, ఇతర రాయితీలు అందుతున్నా జర్నలిస్టులకు మాత్రం గుండు సున్నానే మిగిలింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రేపు మాపు అంటూ కాలం వెలిబుచ్చిన గులాబీ నేతలు జర్నలిస్టులను విస్మరించారు. (2వ పేజీలో..)

- జర్నలిస్టుల చిరకాలవాంఛను మరిచిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు
- గత దీపావళిలోపే పంపిణీకి ఇచ్చిన హామీ ఏమైంది..?
- పేదల మాదిరిగానే బీపీఎల్ కోటాలో ఇవ్వొచ్చంటున్న నిపుణులు
- వృథాగా జర్నలిస్టు సొసైటీలు, ఇతరులకు కేటాయించిన స్థలాలు
- ఐక్యంగా ముందుకెళ్తే ఇళ్ల స్థలాలు వస్తాయంటున్న పాత్రికేయులు

## సాంకేతిక విద్యాభివృద్ధికి పునాదులు వేసింది కాంగ్రెస్సే


**పాలిటెక్నిక్ కాలేజీ**
**నూతన భవన నిర్మాణానికి భూమి పూజ**

**హాజరైన ఎమ్మెల్యే నాయిని, ఎంపీ కడియం కావ్య**

8లో..



## జాబ్ మేళా.. జన సంద్రం




7లో..

- వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగులు
- భారీ ఎత్తున ఏర్పాట్లు చేసిన అధికారులు
- తోపులాటలో పగిలిన కన్వెన్షన్ హాల్ అద్దాలు
- 8 మందికి గాయాలు
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రులు సురేఖ, సీతక్క
- జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలంటూ పిలుపు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి వేలాదిమంది నిరుద్యోగులు తరలి వచ్చారు. వరంగల్ బస్ స్టేషన్ సమీపంలోని ఎంకే నాయుడు వేడుకల మందిరం పరిసరాలు జన సంద్రంగా మారాయి. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 50 కంపెనీల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క (7వ పేజీలో..)

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, ఏప్రిల్ 11, 2025

# పాత్రికేయులకు పంగనామాలు..

- అమలుకు నోచని ఇళ్ల స్థలాల కేటాయింపు
- జర్నలిస్టుల చిరకాలవాంఛను మరిచిన ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు
- గత దీపావళిలోపే పంపిణీకి ఇచ్చిన హామీ ఏమైంది..?
- పేదల మాదిరిగానే బీపీఎల్ కోటాలో ఇవ్వొచ్చంటున్న నిపుణులు
- వృథాగా జర్నలిస్టు సొసైటీలు, ఇతరులకు కేటాయించిన స్థలాలు
- ఐక్యంగా ముందుకెళ్తే ఇళ్ల స్థలాలు వస్తాయంటున్న పాత్రికేయులు



(మొదటి పేజీ తరువాయి..) ఈ క్రమంలో 2023 డిసెంబర్ 7న రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పటికైనా తమ తలరాతలు మారుతాయనుకుంటే ఈ 16 నెలల కాలంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. జర్నలిస్టులు ఏళ్లతరబడి నిర్వహిస్తున్న పోరాటంతో గత దీపావళి పండుగలోపే ఇళ్ల స్థలాలు కేటాయింపు పూర్తి చేస్తామని వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. యూనియన్లు, సొసైటీలు, సిక్స్ మెన్ కమిటీ ల నుంచి లిస్టుల మీద లిస్టులు తెప్పించుకొని షో చేసిన నాయిని రాజేందర్ రెడ్డి మాటలన్నీ నీటి మూటలు అయ్యాయి. ఉత్తరా కుమారుని ప్రగల్భాలుగా మిగిలిపోయాయి.

## పంపిణీకి అనుకూలంగా స్థలాలు..

2009లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వివిధ జిల్లాల్లోని జర్నలిస్టుల సొసైటీలకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇందులో భాగంగా వరంగల్ నగరంలోని కాకతీయ జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి 2009 ఫిబ్రవరి 21న జీవో ఎంఎస్ 228 ద్వారా కాజీపేట దర్గా సమీపంలోని సర్వే నంబర్ 27లో 4.20 ఎకరాలు, ఏకశిల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి 2009 ఫిబ్రవరి 26న చింతగట్టు శివారు మునిపల్లి వద్ద జీవో ఎంఎస్ 301 ద్వారా సర్వే నంబర్లు 158, 171/1లో 10.31 ఎకరాలు కేటాయించారు. భూములు కేటాయించి 16 ఏళ్లవుతున్నా నేటికీ సొసైటీల్లోని జర్నలిస్టులకు పంపిణీ చేయలేదు. అనంతర పరిణామాల్లో యూనియన్ల నిర్లక్ష్యం ఫలితంగా స్థలాల్లో కొంత ఆక్రమణలు జరిగినా ఈ భూములు నేటికీ ఆయా జర్నలిస్టుల సొసైటీల అధీనంలోనే ఉన్నాయి. వాటిని పరిరక్షించుకుంటున్నాయి. మరోవైపు సొసైటీల్లో లేని జర్నలిస్టులకు సైతం ఇళ్ల స్థలాలు కేటాయించాలని పోరాటం చేసిన ఫలితంగా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు నాటి మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటనకు వచ్చినప్పుడు హామీ ఇచ్చి స్థలాలు సేకరించాలని అధికారులకు, ఎమ్మెల్యేలకు ఆదేశాలిచ్చారు. దీంతో అప్పటి వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, అరూరి రమేశ్ హసన్‌పర్తి మండలం మడిపల్లి శివారులో సర్వే నంబర్ 362/1లో 13 ఎకరాలు సేకరించారు. దీనిపై నాటి హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ సైతం ఈ భూమిని జర్నలిస్టులకు ఇవ్వొచ్చని సుముఖత వ్యక్తం చేస్తూ సీసీఎల్ఏకు ఫైల్ పంపగా ప్రభుత్వం అంగీకారం తెలిపింది. అనంతర పరిణామాల్లో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో 2003 డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

## కాంగ్రెస్ పాలనలోనూ అదే జాప్యం..

దశాబ్దాలుగా వరంగల్ నగరంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై కొనసాగుతున్న జాప్యంపై ప్రస్తుత వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు దృష్టికి జర్నలిస్టు సొసైటీల బాధ్యులు, యూనియన్ల నాయకులు పలుమార్లు తీసుకొచ్చారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే .శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించగా వారు సానుకూలంగా స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రెవెన్యూ, సమాచార శాఖలు చూస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితోపాటు వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజుతో చర్చించి లేఖలు కూడా రాశారు. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీల బాధ్యులు, యూనియన్ల నాయకులు, ఎమ్మెల్యేలతో హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వీలైనంత త్వరగా జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలతోపాటు సిక్స్‌మెన్ కమిటీ ఎంపిక చేసిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఫలితంగా గత దీపావళి పండుగలోపే జర్నలిస్టుల కుటుంబాల్లో వెలుగులు నింపుతామని ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు మాట ఇచ్చినా నేటికీ నెరవేరలేదు.

## పేదల మాదిరిగా బీపీఎల్ కోటాలో ఇవ్వొచ్చు..

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే ఎవరైనా లీగల్‌గా ఇబ్బందులు సృష్టిస్తారనే సందేహాలు కొందరికి ఉన్నాయి. ఇలాంటి స్థితిలో ఎలాంటి అడ్డంకులు రాకుండా పేద ప్రజలకు పంపిణీ చేసినట్లుగా బీపీఎల్ కోటాలో జర్నలిస్టులకు 120 గజాల చొప్పున ఇవ్వొచ్చు. దీనికి ఎవరూ అడ్డుపడరు. కోర్టుపరంగా, లీగల్‌గా చిక్కులుండవు. ఈ విషయం గౌరవనీయులైన శాసనసభ్యులకు తెలుసు. రెండేళ్ల క్రితం మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు 120 గజాల చొప్పున అప్పటి ఎమ్మెల్యే క్రాంతికిరణ్ పట్టాలు ఇచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు కరీంనగర్‌లోని జర్నలిస్టులకు 180 గజాల చొప్పున నాటి మంత్రి గంగుల కమలాకర్ ఇచ్చారు. మహబూబ్‌నగర్‌లో అప్పటి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ 120 గజాల చొప్పున జర్నలిస్టులకు పంపిణీ చేశారు. తాజాగా హుస్నాబాద్‌లో ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి జర్నలిస్టులకు 120 గజాల చొప్పున పట్టాలు ఇవ్వడంతోపాటు ఇళ్ల నిర్మాణం చేయిస్తున్నారు. దీనిపై పలువురు సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ల నేతలు, లీగల్ నిపుణులు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు దృష్టికి ఇప్పటికే తెచ్చారు.

## కొందరు జర్నలిస్టు నేతల నిర్లక్ష్యం..

వరంగల్ నగరం ప్రజా ఉద్యమాలకు కేంద్రం. పోరాటాల గడ్డ. త్యాగధనులకు నిలయం. కానీ ఇక్కడి జర్నలిస్టు యూనియన్లలో కొందరు నాయకులు మాత్రం జర్నలిస్టుల సమస్యలపై పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రాజకీయ నాయకుల కంటే తామే గొప్పవారిగా వ్యవహరిస్తున్నారు. దశాబ్దాలుగా చాలీచాలని వేతనాలతో నగరంలో అద్దె ఇండ్లలో కాలం గడుపుతున్న వందలాది మంది కింది స్థాయి పాత్రికేయుల సమస్యలను వీరు పట్టించుకోవడం లేదు. సమావేశాలు, ఎన్నికలు జరిగినప్పుడు ఎవరైనా ప్రశ్నిస్తే రాజకీయ నేతల్లా హామీలివ్వడం పరిపాటిగా మారింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల సాధన విషయంలో ఆధిపత్యపోరుతో వ్యవహరించడమే కాదు.. మంత్రులు, ఎమ్మెల్యేలకు లేనిపోనివి చెబుతూ పబ్బం గడుపుతున్నారనడంలో అతిశయోక్తి లేదు. కొన్ని నెలల క్రితం నగరంలోని ఎమ్మెల్యేలు సైతం జర్నలిస్టుల విషయంలో సానుకూలంగా మాట్లాడారు. ‘ బీఆర్ఎస్ పాలనలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాలేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. ఇందిరమ్మ పాలనలో మేమే ఇస్తాం. మీ ఆకాంక్ష నెరువేరుస్తాం..’ అని అనేక సభల్లోనూ స్పష్టం చేశారు. తాజా పరిణామాలు పరిశీలిస్తే ‘మీ యూనియన్లలో కొందరు నాయకులు, పలువురు సీనియర్లు కలిసి రావడం లేదు.. మేమేం చేయాలి..’ అని పలుమార్లు బహిరంగంగా అన్న విషయం విజ్ఞులైన జర్నలిస్టులకు తెలుసు.

## మాకేం లాభమంటున్న నలుగురైదుగురు..

‘జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలిస్తే మాకేం లాభం..? మేమే మెయిన్ స్టీమ్ జర్నలిస్టులం.. హౌసింగ్ సొసైటీలు, సిక్స్‌మెన్ కమిటీతో మాకు సంబంధం లేదు.. సీనియర్లు, జూనియర్లు కాదు.. మా ఇష్ట ప్రకారమే ఇవ్వాలి.. లేకుంటే కుదరదు..’ అని కొందరు సీనియర్ జర్నలిస్టులమని చెప్పుకునే నలుగురైదుగిరి వైఖరి ఇది. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు రావాలనే విషయం వీరికి గిట్టదు. జర్నలిస్టులంటే పెద్ద పత్రికల్లో ఉండే వారే కాదు. చిన్న పత్రికల్లో పనిచేసే వారు కూడా జర్నలిస్టులనే విషయం వీరికి తెలియకపోవడం విచారకరం. జర్నలిస్టుల్లో మెయిన్ స్టీమ్, స్మాల్ స్టీమ్ అనేది ఉండదు. ఇప్పటికైనా జర్నలిస్టు యూనియన్ల నాయకులు, సొసైటీల బాధ్యులు ఐక్యంగా నిలిచి నగరంలోని ఎమ్మెల్యేలను కలిసి వారికి విన్నవిస్తే వారు మన ఆకాంక్షను నెరవేర్చేందుకు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని సమస్య వరంగల్ నగరంలో ఎందుకొస్తున్నది..? ఎవరు కారణం..? అనే విషయాలను ఎవరికి వారు ఆత్మపరిశీలన చేసుకోవాలి. దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారి కుటుంబాల్లో వెలుగులు నింపుదాం. ఇందుకు అన్ని యూనియన్ల నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిస్తే బీపీఎల్ కోటాలోనైనా ఇళ్ల స్థలాలు కేటాయిస్తారనడంలో ఏమాత్రం సందేహం లేదు.







WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శుక్రవారం, ఏప్రిల్ 11, 2025

# ఆశ్రమ పాఠశాల ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలో, పోస్టు మెట్రిక్, ప్రీ మెట్రిక్ హాస్టళ్లలో హనుమకొండ వరంగలో, జనగామ జిల్లాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంల విస్తృత సమావేశం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ లో జి.శ్వేత అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, హనుమకొండ జిల్లా సీఐటీయూ కార్యదర్శి రాగుల రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ వసతి గృహాలలో ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలుగా సుమారు ఐదు వందల మంది ఏడు సంవత్సరాలుగా పని చేస్తున్నారన్నారని, వీరంతా ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ ఆదివాసీ విద్యార్థులకు అనునిత్యం వైద్య, ఆరోగ్య సేవలు అందిస్తూ కంటికిరెప్పలా కాపాడుతున్నారన్నారు. అలాంటి వీరికి వేతనంతో కూడిన వారాంతపు సెలవులు, పండుగల సెలవులు, మెటర్నిటి సెలవులు, గుర్తింపు, ఈఎస్ఐ కార్డులు ఇవ్వాలన్నారు. వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే గిరిజన ఆశ్రమ పాఠశాలల



ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని కాసు మాధవిచ రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా నూతన కమిటీ అధ్యక్షురాలిగా గుగులోతు శ్వేత, ప్రధాన కార్యదర్శి గుగులోతు కవిత, ఉపాధ్యక్షులు బోడ రాజేశ్వరి, సహాయ కార్యదర్శి మాలోతు సునీత, కోశాధికారి టి రాధికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలిగా కే.సుజాత, ప్రధాన కార్యదర్శి డి.పుష్పలత, ఉపాధ్యక్షురాలు లావణ్య, సహాయ కార్యదర్శి పి.సరిత, కోశాధికారి కమలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** రాయపర్తి మండలం సన్నూర్ గ్రామానికి చెందిన ల్యాదెళ్ల నర్సయ్య పాము కాటుకు గురై హనుమకొండలోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. బాధిత వారి కుటుంబ సభ్యుల వినతి మేరకు, హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి, డిశ్చార్జ్ బిల్లులో అమౌంట్ తగ్గించి, తక్షణమే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సాయాన్నివారి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, కుటుంబ సభ్యులు బద్రి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్కూల్ ఏర్పాటు హర్షనీయం

## పెరుమాండ్ల సాంబమూర్తి



**వరంగల్ వాయిస్, కాజీపేట :** రాష్ట్రంలో పోలీస్ స్కూల్ ఏర్పాటు చేయడం హర్షనీయమని బీసీ టీచర్స్ యూనియన్ (బీసీటీయూ) వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి అన్నారు. కాజీపేట చౌరస్తాలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భద్రతాపరమైన విధుల్లో నిత్యం బిజీబిజీగా గడిపే పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి అత్యున్నత ప్రమాణాలతో కూడిన పోలీస్ స్కూల్ ఏర్పాటు చేయాలని చక్కటి నిర్ణయాన్ని తీసుకున్నారనీ తెలిపారు. కుటుంబాలకు దూరంగా విధులను నిర్వర్తిస్తూ శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా శ్రమిస్తున్న పోలీసులకు చెందిన పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం ఆ పోలీస్ కుటుంబాల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ప్రధానంగా సర్కారు బడులపై తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంచేలా ఉపాధ్యాయులచే పని చేయించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మేరకు పర్యవేక్షణ అధికారుల ఖాళీలను భర్తీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమాజ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు పోలీస్ స్కూల్ మాదిరిగానే ప్రత్యేకంగా జర్నలిస్టుల పిల్లల కోసం ప్రత్యేక స్కూల్ ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# బీజేపీ గాంవ్ చలో కార్యక్రమం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని చర్లపాలెం గ్రామంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పి.శ్రీమాన్, నాయకులు కుమ్మరికుంట్ల శ్రీకాంత్ గాంవ్ చలో కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శిని కలిసి స్థానిక సమస్యలపై వినతి పత్రం అందజేశారు. తరువాత పల్లె దవఖాన (హెల్త్ సబ్ సెంటర్) ను పరిశీలించారు. అందులో కనీస స్థాయిలో మరుగుదొడ్లు లేవు, దీనిపై జిల్లా డీఎంహెచ్ఓతో ఫోన్ లో మాట్లాడారు. తరువాత జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు మెరుగైన విద్య కోసం పీఎం శ్రీ పథకం కింద దరఖాస్తు చేయమని సూచించడం జరిగింది. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో పలువురితో కేంద్రంలోని ప్రధాని మోదీ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ధర్మారపు ముత్తయ్య, కిరణ్ లు పాల్గొనగా బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, తదితరులు పాల్గొన్నారు

# అప్పుల పాలయ్యాం.. ఆత్మహత్యే శరణ్యం

## ప్రజా భవన్ ముందు ఆందోళన



**వరంగల్ వాయిస్, పరకాల :** సర్పంచుల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన అనంతరం సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ కమిషనర్ దివ్యజ్యోతి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత 18 రోజులుగా జిల్లా కలెక్టర్ ప్రజావాణి ద్వారా, పంచాయతీరాజ్ కమిషనర్‌కు పలుమార్లు వినతులు సమర్పించినప్పటికీ స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న నిరాశతో ప్రజా భవన్ ముందు అర్ధనగ్న నిరసనకు దిగామని, కానీ పోలీస్‌లు తమను తీవ్రవాదుల్లా అరెస్ట్ చేసి స్టేషన్‌కి తరలించారని అన్నారు. సర్పంచులు గ్రామ అభివృద్ధి కోసం అప్పులు తీసుకొని ఇప్పుడు కుటుంబాలు అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న దుస్థితిని వివరించారు. ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో నడి మండల సర్పంచ్ వూర రవీందర్‌రావు కూడా పాల్గొన్నారు.

# అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని రిలే నిరాహార దీక్షలు



**వరంగల్ వాయిస్, జనగామ :** పట్టణంలోని హైదరాబాద్ ఎన్ హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్ పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు శుక్రవారం 77వ రోజు ఐద్వా మహిళా సంఘం పట్టణ నాయకురాలు మేడ నాగమణి, దండవసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. దీక్షలో సీపీఎం శాఖ కార్యదర్శి ఎండీ మున్నీర్, లింగాల సుగుణ, ఎండీ బిస్మిల్లా, పశువుల మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమస్యను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా స్పందించి అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఎంపీ, అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షతో ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూడిది ప్రశాంత్ పాల్గొన్నారు.

# పారదర్శకంగా కౌన్సిలింగ్

## సీఎంకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ ప్రభుత్వం పశువైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే దిశగా అడుగులు వేస్తోంది. గత ఆరు సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లోని పశుసంవర్ధక శాఖ సబ్ సెంటర్లలో ఖాళీగా ఉన్న లైవ్ స్టాక్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని వేచి చూస్తున్న వెటర్నరీ అసిస్టెంట్లకు ఇప్పుడు పండగ వాతావరణం ఏర్పడింది. పదోన్నతి లేక ఇంతకాలంగా ఎదురుచూస్తున్న 371 మంది వెటర్నరీ అసిస్టెంట్లకు లైవ్ స్టాక్ అసిస్టెంట్లుగా పదోన్నతులు మంజూరయ్యాయి. ఈ మేరకు పశుసంవర్ధక శాఖ సంచాలకులు డాక్టర్ గోపి, సీనియారిటీ ప్రాధాన్యతకు అనుగుణంగా, పూర్తిగా పారదర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా కోరుకున్న స్థానాలను వారికి కేటాయించారు. ఈ పదోన్నతుల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక కార్యదర్శిసత్యసాయి ఘోష్ కు, సీఎం ఓఎస్డీ చంద్రశేఖర్ రెడ్డికి, సంచాలకులు డాక్టర్ గోపికి, అదనపు సంచాలకులు డాక్టర్ మల్లీశ్వరికి తెలంగాణ నాన్-గెజిటెడ్ వెటరినేరియన్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర అధ్యక్షుడు బింగి సురేశ్, కార్యదర్శి అభిషేక్, సహ అధ్యక్షుడు రతన్, కోశాధికారి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు గణేష్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ బిల్లుల కై మాజీ సర్పంచుల నిరసన



**వరంగల్ వాయిస్, నడికూడ :** హైదరాబాద్ ప్రజా భవన్లో సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నడికూడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే నివాళులర్పించి ప్రగతి భవన్ కమిషనర్ దివ్య జ్యోతి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచుల గోడును పట్టించుకపోవడంతో ప్రజా భవన్ ముందు అర్ధ నగ్న నిరసన తెలియజేస్తుంటే సర్పంచులను నేరస్తులుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టారన్నారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని విమర్శించారు. సర్పంచులు అభివృద్ధి పనుల కోసం అప్పులు తెచ్చి కుటుంబాలు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# డీఎస్సీ-2024 స్పోర్ట్స్ కోట అక్రమాలపై మౌనమేలా.?

- అర్హులైన క్రీడాకారులకు వెంటనే న్యాయం చేయాలి
- 62వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు శ్రావణ్ యాదవ్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రంలో టీచర్ల నియామకానికి సంబంధించిన డీఎస్సీ-2024 స్పోర్ట్స్ కోటా నియామకాలలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం మౌనం వహించడం విచారకరమని 62వ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మేకల శ్రావణ్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ కోటా నియామకల్లో అక్రమాలు జరిగాయని కొంతమంది క్రీడాకారులు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. అభ్యర్థుల ఆవేదనను అర్థం చేసుకున్న హైకోర్టు స్పోర్ట్స్ కోట నియమాకాలపై విచారణకు ఆదేశించారని పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలతో రీ వెరిఫికేషన్ చేసిన అధికారులు.. నాలుగు నెలలు గడుస్తున్న ఆ విచారణ నివేదికను బహిర్గతం చేయడం లేదని ఆరోపించారు. కోర్టును ఆశ్రయించిన అభ్యర్థులు తమకు న్యాయం చేయాలని కోరుతూ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న అధికారులు స్పందించడం లేదన్నారు. అన్ని అర్హతలు ఉండి.. నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరిగితే.. క్రీడారంగ అభివృద్ధి కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ అర్హులైన క్రీడాకారులను గుర్తించి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం కేంద్రంలోని స్థానిక శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి అధికారిక క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండలంతో పాటు జమ్మికుంట మున్సిపాలిటికి సంబంధించిన సుమారు 233 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీఓ ఎస్.రమేష్ బాబు, జమ్మికుంట తహసీల్దార్ గట్ల రమేష్ బాబు, ఇల్లంతకుంట తహసీల్దార్ రాణి, హుజురాబాద్ వీణవంక డిప్యూటీ తహసీల్దారులు నవాజ్, నిజాముద్దీన్ జమ్మికుంట ఆర్ఐ గడ్డం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్‌ను ప్రారంభించిన ఏఎంసీ చైర్ పర్సన్ స్వప్న-సదానందం



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వావిలాల గ్రామంలో మంచినీటి కొరత ఏర్పడడంతో వారు పడుతున్న ఇబ్బందిని వావిలాల గ్రామ ప్రజలు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు మంచినీటి కోసం వావిలాల గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందిని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబుల దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన వారు వావిలాల గ్రామంలో బోరు ఏర్పాటు చేయాల్సిందిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం లను ఆదేశించారు. దీంతో శుక్రవారం వావిలాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసే బోర్ ను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న-సదానందం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రమ, గ్రామ కార్యదర్శి రాము కాంగ్రెస్ పార్టీ వావిలాల గ్రామ శాఖ అధ్యక్షులు వానరాశి జాన్, మాజీ ఎంపీటీసీ మహేంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాడి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణ కేంద్రంలోని నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను శుక్రవారం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు దోహదపడతాయన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

## వేసవి కాలంలో ప్రజలను అప్రమత్తం చేయాలి

### వైద్యాధికారి డాక్టర్ సరోజ



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** వేసవి కాలంలో ఎండల తీవ్రత నుంచి ప్రజల ఆరోగ్య సంరక్షణకు జాగ్రత్తలు పాటించే విధంగా వారిని అప్రమత్తం చేయాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వేసవి కాలంలో వ్యవసాయ పనులు ఉదయం సాయంత్రం వేళల్లో చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్న సమయంలో పనులు కానీ, ప్రయాణాలు కానీ చేయకూడదన్నారు. కూల్ డ్రింక్స్ తగకూడదని, మసాలాలతో కూడిన ఆహారం తినకూడదని అన్నారు. మంచి నీళ్లు కూడా ఎక్కువగా తాగాలని సూచించారు. కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ ద్రావణం తాగాలని సూచించారు. ఆరోగ్య ఉప కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆశా కార్యకర్తలు గ్రామంలో సందర్శించినప్పుడు అవసరం ఉన్న వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఫీల్డ్ సహాయకులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి కూలీలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భద్రయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదోడి ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం



**వరంగల్ వాయిస్ట మహాదేవపూర్ :** ప్రజా పాలన ప్రభుత్వంలో కాళేశ్వరం గ్రామ పంచాయతీ లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు శుక్రవారం కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో ప్రారంభించారు. పేదవాడి ఆకలి తీర్చడానికి సన్నబియ్యం పంపిణీకి ప్రజాపాలన ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ అధ్యక్షుడు షకిల్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నిట్టూరి నగేష్, గ్రామశాఖ ఉపాధ్యక్షులు షేక్ తజోద్దీన్ బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్, అమృతం సారయ్య, లేతకారి రవి, సురేష్, సీనియర్ నాయకులు కొంఢ్ర రాజబాబు గౌ డ్

## పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శిగా వద్దేపల్లి శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** అఖిల భారత పద్మశాలి సంఘం అనుబంధం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శిగా వడ్డేపల్లి శ్రీనివాసును నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల రవీందర్, రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, ప్రధాన కార్యదర్శి దిడ్డి రమేష్ లు శుక్రవారం హనుమకొండలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి ఐక్యతకు, బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా కార్యదర్శిగా ఎన్నికకు సహకరించిన హనుమకొండ జిల్లా కమిటీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ, బత్తుల రవి, బూర సంతోష్, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో..



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని సీపీఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకుడు జన్ను రమేష్ మండల కేంద్రంలో జాగృతి విద్యానికేతన్ స్కూల్లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం జన్ను రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ దేవి, శిరీష , కవిత, రేణుక, రాధిక, సృజన పాల్గొన్నారు.

## ప్రగతిశీల ఉద్యమాలతోనే మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకోగలం

- మానుకోటలో జార్జి రెడ్డి సంస్మరణ సభ




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** దేశంలోబీజేపీ-ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులు అనుసరిస్తున్న మత రాజకీయాలను, మోడీ ప్రభుత్వం పెంచి పోషిస్తున్న మతోన్మాద ఫాసిజాన్ని ప్రగతిశీల ఉద్యమాలతోనే అడ్డుకోగలమని ప్రముఖ కవి, గాయకులు కొమిరే వెంకన్న, పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీలు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ లో ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ నేత, పీడీఎస్ యూ వ్యవస్థాపకులు, ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జి రెడ్డి 53వ వర్ధంతి స్మారక వారోత్సవాల్లో భాగంగా "జార్జి రెడ్డి సంస్మరణ సభ" పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల గౌతమ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొమిరే వెంకన్న, కాంపాటీ పృథ్వీ లు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, కుల, మత, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజ స్థాపనకు జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) మహబూబాద్ జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య, పీడీఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు నందీశ్వర్, జిల్లా నాయకులు సుహితలు ప్రసంగించగా, రోహిత్, శ్రావణ్, ఓంకార్ ,ప్రవీణ్, సమీందర్ రెడ్డి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# భావి తరాలకు మార్గదర్శకుడు పూలే



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తూర్పు నియోజకవర్గంలో బీజేపీ ఓబీసీ ఈస్ట్ కోఆర్డినేటర్ కోమాకుల నాగరాజు ఆధ్వర్యంలో కాశిబుగ్గలోమహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహానికి వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటం చేశారన్నారు. అనంతరం పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, మాచర్ల దీన్ దయాల్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, గోగికర్ అనిల్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు కోట సతీష్, మడిపల్లి నాగరాజు గౌడ్, దేవులపల్లి రాకేష్, కందగట్ల మల్లికార్జున్, చిమ్మని శ్రీకాంత్, గాదె భిక్షపతి, అరికాల రవి, అధికార ప్రతినిధి సాగర్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు గోవింద్ సింగ్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, 19వ డివిజన్ అధ్యక్షులు మామిడల సతీష్, బీజేపీ నాయకులు ముచ్చర్ల ప్రభాకర్, రాఘవచారి, స్వర్గం దశరథం, గోగికార్ క్రాంతి, గాదె అఖిల్, రామ నాగార్జున, బైరీ చిరంజీవి, మాటేటి సూర్యనారాయణ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిబా ఫూలే



➲ తాటిపాముల వెంకట్రాములు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పీడిత ప్రజల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే చిరస్మరణీయులని, వారి ఆశయాల సాధనకు చైతన్యంతో సంఘటితమై పోరాటాలు నిర్వహించడమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లు కాగలదని బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వలబోజు వెంకన్న ఆధ్వర్యంలో వరంగల్ ములుగు రోడ్డు వద్ద 198వ జయంతిని జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అంతరాలు తొలగిపోవాలని మానవులంతా సమానమేనని, సమధర్మం, వ్యక్తి స్వేచ్ఛ కావాలని ధైర్యంగా నిస్వార్థంగాపోరాడిన గొప్పసంఘసంస్కర్త పూలే ఆశయమైన వివక్షతలు, దోపిడీలేని సమసమాజ నిర్మాణం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బలహీన వర్గాల వారంతా ఐక్యంగా పోరాడాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు వలభోజు వెంకన్న, వరంగల్ మండల కార్యదర్శి మేడిది అశోక్, పులుగోటి రమణాచారి, నోముల ప్రదీప్, బచ్చల స్వప్న,పెరుమళ్ల రాజేష్, సరిత, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతీ బాఫూలే జీవితం ఆదర్శప్రాయం

■ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్, విద్యుత్ భవన్, కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా జ్యోతీబా పూలే జయంతిని నిర్వహించారు. ముందుగా సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి మహాత్మా జ్యోతీబాపూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణిచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయులు జ్యోతిబాపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇంచార్జి డైరెక్టర్ హెచ్ ఆర్డీ బి.అశోక్ కుమార్, ఇంచార్జి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ టి.సదర్ లాల్, ఇంచార్జి డైరెక్టర్ ఫైనాన్స్ వి. తిరుపతి రెడ్డి, ఇంచార్జి డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్, సీఈలు కె.తిరుమల్ రావు, రాజు చౌహాన్, రవీంద్రనాథ్, బికం సింగ్, వెంకటరమణ, జాయింట్ సెక్రటరి కె.రమేష్, జీఎంలు అన్నపూర్ణ, వేణుబాబు, వాసుదేవ్, నాగ ప్రసాద్, శ్రీనివాస్, మల్లికార్జున్, దేవేందర్ , కృష్ణ మోహన్, గిరిధర్, సత్యనారాయణ , కంపెనీ సెక్రటరీ కె.వెంకటేశం, డీఈలు, అకౌంట్స్, ఇంజినీర్స్, పిఅండ్ జీ, ఆర్టిజన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

➲ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**వరంగల్ వాయిస్, జనగామ :** మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమకారుడిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా అన్ని వర్గాల సమానత్వానికి పాటుపడిన మహాత్మా జ్యోతిబా పూలే సేవలు నేటి సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. అంతకుముందు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలచే మహాత్మా జ్యోతిబా పూలే గొప్పతనాన్ని తమ పాటల ద్వారా ఆహుతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రవీందర్, డీఎస్సీడీఓ విక్రమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కల్లు గీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బార్నె వెంకట మల్లయ్య, జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షులు వేముల బాలరాజ్, విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు నారోజు రామేశ్వర చారి, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జామ మల్లేష్, కురుమ సంఘ అధ్యక్షులు బాల్దే మల్లేశం, వడ్డెర సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి దుర్గయ్య, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు శివరాత్రి కుమార్, సంచార జాతుల జిల్లా అధ్యక్షులు కడారి రమేష్, కురుమ సంఘ పట్టణ కార్యదర్శి జూకంటి శ్రీశైలం, రజక సంఘ నాయకులు మామిడల రాజు, కురుమ సంఘ నాయకులు మంగ రామకృష్ణ, సీనియర్ పాత్రికేయులు కన్నా పరశురాములు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా పూలేకు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. మహిళా విద్య, సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. పూలే ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు.

## కేయూ ఎస్డీఎల్సీఈలో..



**వరంగల్ వాయిస్, కేయూ :** మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా కేయూసీ ఎస్డీఎల్సీఈలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బింగి శ్రీనివాస్ పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలబోజు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పాసికంటి రాజేంద్రప్రసాద్, రావుల కార్ సురేష్, టెంకురాల కిషోర్, హాసిని, స్వాతి, రమ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఆర్ట్స అండ్ సైన్స్ కళాశాలలో ..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స అండ్ సైన్స్ కళాశాలలో జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుబడిన వ్యక్తి అని అన్నారు. విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి సమాజంలో విద్యాభివృద్ధిని పెంపొందించడానికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతి రావు పులే చిత్ర పటానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వేముల శ్రీనివాస్, కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ నాగరాజు, జిల్లా లీగల్ సెల్ చైర్మన్ తోట వెంకట రాజ్ కుమార్, జిల్లా ఐఎన్ టీయూసీ చైర్మన్ కూర వెంకట్, అంబేద్కర్ రాజు, బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, పల్లె రాహుల్ రెడ్డి, ఇప్ప శ్రీకాంత్, బండారి జనార్ధన్ గౌడ్, రాజ మల్లారెడ్డి, మహమ్మద్ జాఫర్, మాడిశెట్టి సతీష్, వల్లపు రమేష్, రహీమున్నిస్సా బేగం, తాళ్లపల్లి మేరీ, తక్కలపల్లి మనోహర్, పి.ఆంజనేయులు, గాండ్ల స్రవంతి, మహమ్మద్ ఖుర్షీద్, మండల సమ్మయ్య, లహరి, మల్లం కుమర్, ఆజాద్ సింగ్ పాల్గొన్నారు.

# విద్యతోనే సామాజిక సమానత్వం సాధ్యం

◆ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యతోనే జీవితాల్లో సుస్థిరమైన మార్పులు సాధ్యమవుతాయన్న ఆశయంతో పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా మనమంతా కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. శుక్రవారం జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన హనుమకొండలోని ములుగు రోడ్డు వద్ద గల మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఒకనాటి కుల, వర్ణ వ్యవస్థల వల్ల దళితులు, బడుగు, బలహీన వర్గాలు తీవ్ర వివక్షతకు గురయ్యారని, అలాంటి సమాజంలో 1827లోనే బడుగు బలహీన వర్గాల, మహిళల అభ్యున్నతికి పూలే చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల విద్య కోసం వారు చేసిన కృషి అందరికీ ఆదర్శనీయమన్నారు. జ్యోతిబా పూలే జయంతి రోజును ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, హనుమకొండ నగరంలో బీసీల కోసం పూలే భవనం ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు డా.చిర్ర రాజు, బోనగాని యాదగిరి గౌడ్, తంగళ్లపల్లి రమేష్, అరేగంటి నాగరాజు, వల్లల జగన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పూలే గొప్ప సంఘ సంస్కర్త




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నాడు. పూలే జయంతిని పురస్కరించుకుని మానుకోట జిల్లా కేంద్రంలోని బిసి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంచాల రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు కమ్మగాని కృషమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శంతన్ రామరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో..



**వరంగల్ వాయిస్, రంగశాయిపేట :** అభ్యుదయ సేవా సమితి,వరంగల్ జిల్లా బీసీ మేధావుల వేదిక సంయుక్తంగా గవర్నమెంట్ ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్, రంగశాయిపేట, వరంగల్ పట్టణంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ అర్బన్ హెల్త్ సెంటర్ రంగశాయిపేట వైద్యాధికారి డాక్టర్ పి.రమ్య అధ్యక్షత వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీసీ మేధావుల వేదిక వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మండల పరశురాములు మాట్లాడుతూ "మహాత్మా జ్యోతిరావ్ పూలే గారు దూరదృష్టి గల సామాజిక సంస్కర్త, గొప్ప విద్యావేత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శ్రీలత, విజలక్ష్మి, భాగ్యలక్ష్మి, జేకే జయమణి, బండారి లక్ష్మి (స్టాఫ్ నర్స్), సుష్మిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఎంపీసీఐ (యూ) ఆఫీసులో చిత్రపటానికి పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులఅర్పించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ ఏఐసీటీ యూ జిల్లా అధ్యక్షులు ఎం.సాగర్, నర్ర ప్రతాప్ అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నార రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ఐఎఫ్ టీయూ జిల్లా నాయకులు ఆర్.సుమన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పూలే స్ఫూర్తితో మే 20న దేశవ్యాప్తంగా కార్మిక సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా వరంగల్ జిల్లాలో సమ్మెను విజయవంతం చేయడం కోసం సన్నాహకంగా వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఏప్రిల్ 19న సదస్సును ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా సదస్సును విజయవంతం చేయాలని వారు కోరారు.

## జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జానపద గిరిజన విజ్ఞాన పీఠం, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పీఠాధిపతి ఆచార్య భూక్య బాబురావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠానికి నూతనంగా జూనియర్ అసిస్టెంట్ గా వచ్చిన భూక్య కృష్ణ మోహన్ ను, నాలుగో తరగతి సిబ్బంది నాసగోని ఆంజనేయులును, స్వీపర్ కౌడగాని కస్తూరి బాయిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఠం సిబ్బందితో పాటు పరిశోధక విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు మార్గ దర్శకుడు పూలే



**వరంగల్ వాయిస్, శాయంపేట :** అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళా విద్యకు జ్యోతిరావు పూలే మార్గదర్శకుడని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం పూలే జయంతి వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు.. పూలే ఆశయాలకు అనుగుణంగా నడవడమేవయనకు మనమిచ్చే ఘన నివాళులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాసని చంద్రప్రకాష్, చల్ల చక్రపాణి, మారపెల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి కట్టయ్య, రాజేందర్, వరదరాజు. జక్కుల రఘు, దామరకొండ కొమురయ్య, భాస్కర్, శంకరాచారి, ఎండి సాదిక్ పాల్గొన్నారు.

## ఆశ్రమానికి నిత్యావసరాల అందజేత



**వరంగల్ వాయిస్, మామునూర్ :** మామునూర్ నాలుగవ బెటాలియన్ కమాండెంట్ బి.రామ్ ప్రకాష్ ఆదేశాల మేరకు అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్ లో భాగంగా సి-కంపెనీ అధికారులు, సిబ్బంది లక్ష్మీపురంలోని న్యూ లైఫ్ సొసైటీ బాలబాలికల ఆశ్రమాన్ని సందర్శించి వారికి నిత్యావసర వస్తువులు, పండ్లు, స్కూల్ బాగ్స్ అందిచారు. ఈ కార్యక్రమంలో సి-కంపెనీ ఆర్ఐ కిరణ్, ఆర్ఎస్ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో స్కాంగ్రెస్ అబద్దపు ప్రచారం

బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట 12వ డివిజన్ లో రాగి రజిని ఇంట్లో సన్నబియ్యంతో వండిన అన్నంతో శుక్రవారం గంట రవికుమార్, బీజేపీ నాయకులు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పథకం ద్వారా పేదప్రజల కడుపు నింపడానికే 80 శాతానికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ధిపొందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గడిచిన 5 సంవత్సరాలుగా కరోనా సమయం నుంచి దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పంపిణీకి సహకరిస్తుందన్నారు.

## స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ పరిశీలన



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని ల్యాదెల్ల గ్రామంలోని నీటిపారుదల భవనాలలో ఏర్పాటు చేస్తున్న స్కిల్ డెవలప్ మెంట్, చిన్నతరహ పరిశ్రమల టీ హబ్ సెంటర్ పనులను శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రీనరీ పనులను సైడ్ డ్రైనేజి ఎత్తు పెంచాలని సూచించారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంట్ సొసైటీ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎంపీడీవో గుమ్మడి కల్పన, ఏపీవో శారద, ఏపీఎం ఝాన్సీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్ రెడ్డి, సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, సదిరం పోశయ్య, పోలేపాక శ్రీనివాస్, దురిశెట్టి భిక్షపతి, రాసమల్ల కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వరంగల్ వాయిస్, దామెర :** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ 33/11 కేవీలో నెలవారి విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ ను నిలిపివేయడం జరుగుతున్నదని దామెర సబ్ స్టేషన్ పరిధిలో గల దామెర, సింగరాజుపల్లి, వెంకటాపూర్, లాదెల్ల, ఓగులాపూర్, దమ్మన్నపేట్, ముస్తాలపల్లి, తక్కలపాడు గ్రామాల గృహ వాణిజ్య వ్యవసాయ పారిశ్రామిక వినియోగదారులందరూ సహకరించగలరని స్థానిక ఏఈ గుర్రం రమేష్ తెలిపారు.








# జాబ్ మేళా.. జన సంద్రం




- వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగులు
- భారీ ఎత్తున ఏర్పాట్లు చేసిన అధికారులు
- తోపులాటలో పగిలిన కన్వెన్షన్ హాల్ అద్దాలు
- 8 మందికి గాయాలు
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మంత్రులు సురేఖ, సీతక్క
- జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలంటూ పిలుపు

**(మొదటి పేజీ తరువాయి..)** ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఉద్ఘాటించారు. వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రుల సమావేశానికి కొంతమందిని మాత్రమే లోనికి అనుమతించారు. ఊహించిన దానికంటే ఎక్కువ మంది నిరుద్యోగులు జాబ్ మేళాకు తరలి రావడంతో పాటు వారు ఒక్క సారిగా హాల్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా తోపులాట జరిగింది. దీంతో కన్వెన్షన్ హాల్ డోర్ అద్దాలు ధ్వంసమయ్యాయి. గాజు పెంకులు గుచ్చుకుపోయి ఎనిమిది మందికి గాయాలయ్యాయి.

ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. వరంగల్ తూర్పు నియోజక వర్గ పరిధిలోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సహచర మంత్రి ధనసరి అనసూయతో కలిసి కొండా సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రులు కొండా సురేఖ, సీతక్క, కలెక్టర్ లు పరిశీలించారు. తొలిత 17 మంది నర్సింగ్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు, కలెక్టర్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులకు వారు గణమాలలు వేసి, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్షతో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశ విదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని అన్నారు.

తెలంగాణ రైజింగ్ ఇక ఆగదని, ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్‌గా మనం నిలిచామని మంత్రి వెల్లడించారు. నిరుద్యోగుల బాధలను గుర్తించే.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. ఒకే ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలు ఇచ్చిన ఘనత తెలంగాణలోని ప్రజా ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించడం చరిత్రాత్మకం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖను అభినందించారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగాల కోసం యువకులు పోరాడి సాధించుకున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధం అవుతూనే ఇలాంటి జాబ్ ల ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఎక్కడ ఉద్యోగ అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకోవాలని దీని ద్వారా పనిలో అనుభవం నైపుణ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, టాస్క్ సీఈఓ రెడ్డి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, కావేటి కవిత, బైర బోయిన ఉమా, బాల్నే సురేష్, బసవరాజు కుమారస్వామి, ఫుర్కాన్, బల్దియా అదనపు కమిషనర్ జోనా, జడ్పీసీఈఓ రామ్ రెడ్డి, డీఆర్ డీఏ కౌసల్య, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### తోపులాట..

నిరుద్యోగులు వేలాదిగా తరలి రావడంతో తోపులాట జరిగింది. ఎవరికి వారు లోనికి వెళ్లేందుకు ప్రయత్నించడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. నిరుద్యోగుల తోపులాటలో కన్వెన్షన్ హాల్ ప్రధాన ద్వారం అద్దాలు ధ్వంసం అయ్యాయి. పగిలిన అద్దాలపైనుంచే నిరుద్యోగులు వెళ్లడంతో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వారిని హుటాహుటిన అక్కడే ఉన్న 108 వాహనంలో ఎక్కించి ప్రథమ చికిత్స నిర్వహించారు.















# సాంకేతిక విద్యాభివృద్ధికి పునాదులు వేసింది కాంగ్రెస్సే

- పాలిటెక్నిక్ కాలేజీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ
- హాజరైన ఎమ్మెల్యే నాయిని, ఎంపీ కడియం కావ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నూతన పాలిటెక్నిక్ భవనానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 28 కోట్లు నిధులు మంజూరు చేసింది. దీంతో శుక్రవారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో సాంకేతిక విద్యాభివృద్ధికి పునాదులు పడింది కాంగ్రెస్ హయాంలోనే అని అన్నారు. భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ హయాంలో 1955 వ సంవత్సరంలో వరంగల్ పట్టణ నడిబొడ్డులో ఏర్పాటు చేయబడిన సాంకేతిక విద్యాలయం వరంగల్ పాలిటెక్నిక్ కాలేజీ అని గుర్తు చేశారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సాంకేతిక విద్యా శాఖ మంత్రిగా ఉన్న జిల్లాకు చెందిన హయగ్రీవ చారి కూడా ఈ కళాశాలను ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. నేటికి 70 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 2014 తెలంగాణ ఆవిర్భావం నాటికి అత్యంత శిథిలావస్థకు చేరుకొని ప్రమాదః భరితంగా మారింది. ఆ సందర్భంలో ఆ నాటి విద్యార్థి నాయకులు, విద్యార్థులు సంబంధిత సాంకేతిక విద్యాశాఖా ఉన్నతాదికారుల దృష్టికి , వరంగల్ జిల్లా యంత్రాంగం దృష్టికి, ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేక సార్లు సమస్యను తెలియ చేసినప్పటికి పట్టించుకోలేదు. నేను శాసన సభ్యుడిగా ఎన్నికయ్యాక కళాశాల పూర్వ విద్యార్థులు ప్రిన్సిపాల్ మా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈవీ. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు వచ్చి కలవడంతో పాలిటెక్నిక్ కళాశాల నూతన భవనానికి నిధులు కావాలని లేఖ రాయడం జరిగింది. గత దశాబ్ద కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.28 కోట్ల నిధులను పాలిటెక్నిక్ భవనానికి విడుదల చేశారు. అతి త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి కళాశాల నూతన భావన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి భవిష్యత్ తరాల విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ కానుకగా అందిస్తామని అన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ ఇంజనీరింగ్ విద్యనూ అందించడమే కాకుండా ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ ద్వారా, స్వయం ఉపాధి పథకాల ద్వారా వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఎల్లా వేళల కృషి చేస్తోందని అన్నారు. వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని పేడ చెవిన పెట్టిందని, వారు కేవలం తమ అభివృద్ధిని మెరుగు పరచుకోవడం తప్ప నగర అభివృద్ధి కోసం చేసింది శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్, డాక్టర్ రామ్ ప్రసాద్, కళాశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈవీ శ్రీనివాస్ రావు, మేకల అక్షయ్ కుమార్, శ్రీ విద్య, కుమ్మరి వేణు. బానోత్ వెంకన్న, రవితేజ, కుమార్, దయాకర్, శ్రీలేఖ, కళాశాల గత ప్రిన్సిపాల్ రామనారాయణ, వెంకట నారాయణ, బోధనా సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులూ వేముల శ్రీనివాస్, బంక సరళ, రహీమున్నిసా బేగం, అంబేద్కర్ రాజు, తాళ్లపల్లి మేరి, నాయకులు పాల్గొన్నారు.




## బాలల అక్రమ రవాణా నిర్మూలనపై సదస్సు

**వరంగల్ వాయిస్, మహబూబాద్ :** బాలల అక్రమ రవాణా నిర్మూలనలో డ్రైవర్ల పాత్ర కీలకమని జిల్లా షీ టీమ్స్ ఎస్ఐ సునంద, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డాక్టర్ నాగవాణి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని ముదిరాజ్ భవన్ లో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన మానవ అక్రమ రవాణా నిర్మూలనలో డ్రైవర్ల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర.శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్లు శిరీష , సమరారెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు వీరన్న, పోలీస్ సిబ్బంది సుప్రజ, అరుణ, పార్వతి ,రమేష్ తదితరులతో పాటు ఆయా ప్రాంతాల నుంచి సుమారు 60 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.



## శ్రీ సీతారాములకు వైభవోపేతంగా నాగ బెల్లి

**వరంగల్ వాయిస్, గణపురం :** శ్రీరామనవమి తొమ్మిది రోజుల ఉత్సవాల కార్యక్రమాల భాగంగా మండల కేంద్రంలోని సనాతన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం కీలక ఘట్టమైన శ్రీ సీతారాముల వారి నాగబెల్లి శ్రీ పుష్ప యాగములు అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగాయి. ఆలయ ధర్మకర్తలు జంగిలి వెంకటేశ్వరరావు, జంగిలి శ్రీనివాసరావు, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, కమిటీ సభ్యులు, భక్త భజన బృందం పలువురు గొప్ప దాతల సహకారంతో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నేత్రానందంగా జరిగాయి.



# సామాజిక ఉద్యమ కెరటం పూలే

- మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయిని, నాగరాజు, ఎంపీ కావ్య ఘన నివాళులు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహాత్మా జ్యోతిరావు బాపూలే జయంతి సందర్భంగా శుక్రవారం మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎంపీ కడియం కావ్య ములుగు రోడ్డు దగ్గరలోని పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి ఆయనను స్మరించుకుంటూ ఆయన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సామాన్యుడిగా మొదలై.. సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త పూలే భావి తరాలకు సైతం మార్గదర్శకుడని నాయిని రాజేందర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. సమాజంలో వివక్షకు తావు లేదని, సమానత్వం ఉండాలని జీవితాంతం పోరాడిన మహనీయుడు పూలేకు సీఎం ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

## బీఆర్ఎస్ రజితోత్సవ సభతో సత్తా చాటుదాం

- 27న సభ చూసి సీఎం రేవంత్ దిమ్మతిరగాలి
- సిరికొండ మధుసూదనాచారి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ రజితోత్సవ సభ 'న భూతో.. న భవిష్యత్తు ' అన్న రీతిలో జరగనున్నదని శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఈ మహాసభలో ఓరుగల్లు సత్తా చాటాలని, లక్షలాదిగా స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈనెల 27న ఎల్కతుర్తి సమీపంలో జరిగే సభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని, ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు తరలి వస్తారని తెలిపారు. శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ఏ ఒక్క సామాజిక వర్గం కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఆనందంగా జీవించడం లేదన్నారు. కాంగ్రెస్ ను నమ్మి ఓట్లు వేసిన ప్రజలు అనతి కాలములోనే తాము మోసపోయిన విషయాన్ని గ్రహించారన్నారు. నాటి ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ సాధించి, ఆ తరువాత సీఎంగా పదేళ్లు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తే.. నేటి ముఖ్యమంత్రి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుత వేసవిలో ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. హెచ్ సీయూ భూముల అంశంలో ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలను చూసిన ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని మధుసూదనాచారి అన్నారు. రజితోత్సవ సభకు పండుగలా తరలిరావాలని, ఆ ప్రభంజనాన్ని చూసి సీఎం రేవంత్ రెడ్డి దిమ్మతిరగాలని అన్నారు. పాలన చేతగాని సీఎం ...కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులపై తిట్ల దండకం సాగిస్తూ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్రావు, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య అధికార పార్టీపై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ రజితోత్సవ సభతో కాంగ్రెస్ పతనం ఖాయమని, సభను అడ్డుకునేందుకు ఎవరిని కుట్రలు చేసినా ఆగదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితల సతీష్ కుమార్, నన్నపునేని నరేందర్, మాజీ జడ్పీ చైర్మన్ సాంబార్ సాంబారావు, మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com